కల్తీ పెట్రోల్‌తో వాహనదారుల ఆందోళన

గుమ్మడిదల, ఫిబ్రవరి 10: మండలంలోని కానుకుంట హర్ష ఫిల్లింగ్ స్టేషన్‌లో కల్తీ పెట్రోల్ కలకలం సృష్టించింది. స్థానికుల కథనం మేరకు.. శనివారం బంక్‌లో పెట్రోల్ పోయించుకున్న వాహనదారుల వాహనా లు ఆగిపోయాయి. దీంతో బైక్‌ల నుంచి పెట్రోల్ తిసి చూడగా పూర్తిగా నీళ్లు కనిపించడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. బంక్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవా లంటూ నినాదాలు చేశారు.

అక్కడికి చేరుకున్న ఫిల్లింగ్ స్టేషన్ యాజ మాన్యం, పోలీసులు వాహనదారులను శాంతింపజేశారు. సొంత నిధులతో వాహనా లను పూర్తిగా రిపేర్ చేయిస్తామని బంక్ నిర్వా హకులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కానుకుంట బంకులో కల్తీ పెట్రోల్ రావడంతో ఆందోళన చేస్తున్న వాహనదారులు

జాబ్ మేళాకు అనూహ్య స్పందన

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 10 : స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళా శాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యా సంస్థల్లో వివిధ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వ హించిన జాబ్‌మేళాకు 129మంది అభ్యర్థు లు హాజరయ్యారని పేర్కొన్నారు. టీఎస్‌కేసీ, ఈడీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన జాబితాను త్వరలో విడుదల చేస్తారన్నా రు. విద్యార్థులు ఆయా ఉద్యోగాలను పొందడా నికి నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య వి ద్యాసంస్థల డీన్ మురళీకృష్ణ, కళాశాల వైస్‌ప్రి న్సిపాల్ ప్రవీణ, టీఎస్‌కేసీ కన్వీనర్ ఏవీ శర్మ, ఈడీసీ కన్వీనర్ వెంకటేశం పాల్గొన్నారు.

అభ్యర్థులకు సూచనలు చేస్తున్న కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ప్రవీణ

యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

జహీరాబాద్, ఫిబ్రవరి 10: యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, యువకుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్రికెట్ టోర్న మెంట్ ఎంతో ఉపయోగపడుతుందని హుగ్గెల్లి ఎంపీటీసీ రాములు తెలిపారు. శనివారం జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి తండా లో సేవాలాల్ జయంది సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.

గిరిజన యువకులు చదువుతోపాటు ఆట ల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో గిరి జన సంఘం నాయకులు భీంరావు నాయక్, సంజీవ్‌కుమార్ పవార్, విజయ్‌రాథోడ్, గోపాల్, దత్తురెడ్డి, నరేశ్ చౌహన్, సంజీరాథో డ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులకు స్థానచలనం

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 10: జిల్లాలో రెవెన్యూ అధికారితోపాటు ఇద్దరు నిమ్జ్ స్పెష ల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆరుగురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా రెవెన్యూ అధికారిగా పని చేస్తున్న మెంచు నగేశ్‌ను రెవెన్యూశాఖలో రి పోర్ట్ చేయాల్సిందిగా రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశా రు. గతంలో సంగారెడ్డి ఆర్డీవోగా పనిచేసిన నగేశ్ పదోన్నతిపై జిల్లాలో డీఆర్వోగా బాధ్య తలు చేపట్టిన విషయం తెలిసిందే. గతంలో కలెక్టరేట్ ఏవోగా కూడా పనిచేసిన ఆయన జి ల్లాలో సుధీర్ఘంగా సేవలందించిన అనుభవం ఉన్నది. జహీరాబాద్ పారిశ్రామిక కారిడార్ నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిపాల్, రాధాబాయిలను ప్రభుత్వం బదిలీ చేసింది. మహిపాల్ హైద రాబాద్ ఎస్‌డీసీ, రాధాబాయి సిరిసిల్ల డిప్యూ టీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. జిల్లాలో మరో ఆరుగురు తహసీల్దార్లకు బదిలీలయ్యాయి.

రైతులు పప్పుదినుసుల సాగుపై దృష్టి సారించాలి

అందోల్, ఫిబ్రవరి 10: రైతులు పప్పుది నుసుల సాగుపై దృష్టి సారించాలని సంగు పేట ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత అన్నారు. శనివారం ప్రపంచ పప్పుదినుసుల దినోత్సవం సందర్భంగా కాన్సాన్‌పల్లి గ్రామం లో పొలాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పప్పు దినుసులు పండించడంతో నేల కోతకు గురి కాకుండా ఉంటుందన్నారు. కార్బన్‌శాతం పెరగడంతోపాటు వాతావరణంలో నత్రజని ని భూమి సేకరించి మొక్కల పెరుగుదలకు తోడ్పడుతుందన్నారు. దీంతో పంటల్లో రసా యనిక ఎరువుల వాడకంతోపాటు పెట్టుబ డులు సైతం తగ్గుతాయన్నారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పప్పుదినుసుల పంటలు సాగు చేస్తే నీటిఎద్ద డిని తట్టుకోవడంతోపాటు మంచి దిగు బడులు వస్తాయన్నారు.

కన్సాన్‌పల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

సంగారెడ్డి, ఫిబ్రవరి 10 : గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈనెల 15న దేశవ్యాప్తంగా సెల వు దినంగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నా యక్ విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని గిరిజన సంఘం కార్యాలయంలో మాట్లాడు తూ 15కోట్ల గిరిజనుల ఆరాధ్యుడు సేవా లాల్ జయంతిని సెలవు ప్రకటించి బంజారా లకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమం లో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్‌నాయక్, నాయకులు రామావత్ కిషన్, రామావత్ సురేందర్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి ఏర్పాట్లు

జహీరాబాద్, ఫిబ్రవరి 10: సేవాలాల్ మ హారాజ్ జయంతిని నిర్వహించేందుకు జహీ రాబాద్‌లో ఏర్పాట్లు చేస్తున్నామని ఏఐబీఎ స్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్‌పవార్ తెలిపారు. ఈ నెల 15న సేవా లాల్ మహారాజ్ జయంతిని నిర్వహించేం దుకు నియోజకవర్గంలో ఉన్న 54గిరిజన తండాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. పట్ట ణంలో భారీర్యాలీ నిర్వహించి బంజారా భవ నంలో వేడుకలు నిర్వహిస్తామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ సంఘం నాయకుడు జైపాల్‌నాయక్

ప్రభుత్వ భూముల పరిశీలన

జిన్నారం, ఫిబ్రవరి 10: ఖాజీపల్లి పంచా యతీలోని ప్రభుత్వ భూములను శనివారం ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ పరిశీలించా రు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభు త్వ భూముల్లో తరచూ అక్రమ నిర్మాణాలు జరు గుతుండడంతో రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. ఈ నేపథ్యంలో ఆర్ఐ ఖాజీపల్లి గ్రామాన్ని, సర్వేనంబర్ 181లోని జీఎంఆర్ కాలనీ, ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టా ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సిర్గాపూర్ : మాజీ సర్పంచ్‌లను సన్మానిస్తున్న మాజీఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కల్హేర్ : రైతు బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, ఫిబ్రవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నారాయణఖేడ్ మాజీఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బసవ ప్రదీప ఫంక్షన్ హాల్‌లో మాజీ సర్పంచ్‌లను శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి 60 రోజులు దాటినప్పటికీ ఇంకా ఆరు గ్యారెం టీలను అమలు చేయలేదన్నారు. కేవలం రెండుమాత్రమే అమలు చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నీరుకారుస్తున్నదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేస్తామ ని గొప్పలు చెప్పుకున్న ప్రస్తుత పాలకులు రెండు నెలలైనప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో రైతులకు రైతుబంధు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలను వందరోజుల్లో అందజేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగారం బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, బసప్ప, మాజీ సర్పంచ్‌లు సిద్దు, శ్టప్ప, రాజుపాటిల్, ప్రకాశ్, బసప్ప పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

సిర్గాపూర్, ఫిబ్రవరి 10: కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రా మాలు అభివృద్ధి చెందాయని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శని వారం సిర్గాపూర్ మండలకేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో మాజీసర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా భూపాల్‌రెడ్డి మాజీ సర్పంచ్‌లకు శాలు వాకప్పి సన్మానం చేశారు. అనంతరం మాట్లాడుతూ పదవులు లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్య క్షుడు సంజీవరావు పాటిల్, మండల కోఆప్షన్ సభ్యుడు బషీర్, మాధవరావు, ఎంపీటీసీలు శాంతాబాయి, శివురాం, రమేశ్, మాజీ సర్పంచులు రవీందర్, విజయ్, యాదవరావు పాటిల్ ఉన్నారు.

రైతులనే ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

కల్హేర్, ఫిబ్రవరి 10 : రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కృష్ణపూర్ గ్రామానికి చెందిన చాకలి మొగులయ్య భార్య మృతి చెందడంతో మంజూరైన రూ. 5లక్షల రైతు బీమా చెక్కును మొగులయ్యకు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం గా కృషి చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మాణిక్‌ప్రభు, నాయకులు అంజ య్యసాగర్, మోహన్‌సాగర్, నాగిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాములు ఉన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

పుల్కల్, ఫిబ్రవరి 10: ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తు ఈ నెల 16న ని ర్వహించే దేశవ్యాప్త సమ్మె గ్రామీణబంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. శనివారం మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో కార్మికుల సమ్మెపై కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభు త్వం పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న కార్మికులకు, రైతులకు, ప్రజలకు చేసిం దేమి లేదని విమర్శించారు. రైతులకు మద్ద తు ధర ఇవ్వకుండా రైతువ్యతిరేక విధానాల ను తెచ్చి మోదీ రైతులను మోసం చేశారన్నా రు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల ను రద్దు చేయాలని గ్రామీణ ఉపాధి ద్వారా కూలీలకు 200 పని దినాలు కేటాయించి ఆరు కూలీలు చెల్లించి బడ్జెట్‌లో తగిన నిధు లు కేటాయించి ఉపాధిహామీ పథకాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో పుల్కల్ మండల కన్వీనర్ కృష్ణ, నాయకులు లక్ష్మా రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

సంగమేశ్వరుడిని దర్శించుకున్న జడ్పీటీసీ

ఝరాసంగం, ఫిబ్రవరి 10: ఝరా సంగం మండల పరిధిలోని కుప్పానగర్ శివారులో కొలువుదీరిన గుబ్బడి సంగమే శ్వర స్వామి ఆలయంలో రాయికోడ్ జడ్పీ టీసీ మల్లికార్జున్ పాటిల్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వ హించారు. కుప్పానగర్ గ్రామానికి చెందిన షెట్కార్ రాజశేఖర్ కుటుంబ సభ్యులు భక్తు లకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పండరీనాథ్, నాయకులు నర్సింహులు, శంకర్, సత్యనారాయణ, ప్ర శాంత్‌పాటిల్, సిద్దన్న, న్యాయవాది మానిక్ పాటిల్, పండరిస్వామి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన అదుర్స్

సిర్గాపూర్, ఫిబ్రవరి 10: అంతర్గాంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శని వారం విద్యార్థులు వివిధ వేషధారణలో చేప ట్టిన ప్రదర్శనలు అలరించాయి. 7వ తరగతి విద్యార్థులు రాయప్రోలు సుబ్బారావు రచిం చిన ''శ్రీలు పొంగిన జీవ గడ్డయి'' అనే దేశ భక్తి గేయాన్ని పాడుతూ ప్రదర్శించారు. ఇందులో భరతమాత, గాంధీజీ, అంబేద్క ర్, అల్లూరి సీతారామరాజు వంటి మహానీ యుల వేషధారణలో విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన అదుర్స్ అనిపించింది. విద్యార్థు లను హెచ్ఎం భరత్, టీచర్ శివకుమార్ స్వామి అభినందించారు.

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలను సందర్శించిన డీఈవో వెంకటేశ్వర్లు

పదోతరగతి విద్యార్థినితో మాట్లాడుతున్న డీఈవో

పుల్కల్, ఫిబ్రవరి 10: పదోతరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటే శ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని కస్తూర్బా బాలికల పాఠశాల, ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో కస్తూర్బా పాఠశాలలో తరగతి గదుల ను, వంటశాలను పరిశీలించారు. ప్రత్యేక తర గతులు నిర్వహిస్తున్నారా.. మెనూ ప్రకారం సమయానికి భోజనం అందిస్తున్నారా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరుపట్టికను, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు.

అనంతరం పదోతరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. అనంతరం ఆద ర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లల్లో విద్యార్థులతో మాట్లాడారు. ఆదర్శ పాఠ శాల బాలికల వసతి గృహాన్ని పరిశీలించి తొం దరలోనే నూతన వసతి గృహాన్ని అందుబా టులోకి తీసుకొస్తామన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకో వాల్సిన బాధ్యత మీపై ఉందంటూ ప్రిన్సిపాల్ జ్యోతి హెచ్సిభాకు సూచించారు. కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి అంజయ్య, ఉపాధ్యాయులు పద్మాబాయి, రజిని, శ్రీవా ణి, మంజుల, నవనీత, ప్రియాంక, సీఆర్పీలు ప్రభాకర్, మల్లేశం ఉన్నారు.

కార్పొరేటర్‌కు సన్మానం

రామచంద్రాపురం, ఫిబ్రవరి10: ఆర్సీపురం డివిజన్ కార్పొరేట ర్‌గా మూడేండ్లు పూర్తయిన సందర్భంగా శనివారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్‌ను వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ ప్రజల సహకారంతో కార్పొ రేటర్‌గా విజయవంతంగా మూడేండ్లు పూర్తి చేసుకున్నానన్నారు. ఆర్సీపురం డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా ఎన్నో అభి వృద్ధి పనులు చేయాల్సి ఉన్నదన్నారు. కార్యక్రమంలో రఘురాంరెడ్డి, విఠల్‌రెడ్డి, దేవేందర్‌యాదవ్, బాల్‌రెడ్డి, ప్రకాశ్, మల్లేశ్, సతీశ్, రాకేశ్, ఎంఏ ఖాన్, నవీన్, మహేశ్, శేఖర్, ఖాజా ఉన్నారు.

కార్పొరేటర్ పుష్పానగేశ్‌ను సన్మానిస్తున్న వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు

పత్తి వ్యర్థాలతో జీవబొగ్గు తయారీ భేష్

కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ఏడీఏ భిక్షపతి

ఝరాసంగం, ఫిబ్రవరి 10: పత్తి పంట వ్య ర్థాలతో జీవబొగ్గు తయారు చేయడం బాగుం దని వ్యవసాయశాఖ ఏడీఏ భిక్షపతి అన్నారు. శనివారం ఝరాసంగం మండలకేంద్రంలో అరణ్య శాశ్వత వ్యవసాయ సం స్థ, ఉయ్యాల ట్ట సంస్థతో కలిసి జీవబొగ్గు తయారు చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి పంట వ్యర్థాలతో జీవబొగ్గును పైరాల్సిస్ పద్ధతిలో తయారు చేసి జీవామృతంతో కానీ, సేంద్రియ ఎరువు, మీనామృతంతో కలిపి ఎక రానికి 250కిలోలు వేస్తే నేలలో కర్బనశాతా న్ని పెంచడానికి అవకాశం ఉంటుందన్నారు. గతేడాది కొంతమంది రైతులు పత్తి, మిరప, జొన్న, మామి డి తోటల్లో వేయగా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. జీవబొగ్గు ఒక్క సారి భూమిలో వేస్తే వందేండ్లు భూమిలోని తేమను నిలకడగా ఉంచడంతోపాటు పంట కు ఉపయోగపడే సూక్ష్మజీవులు భూమిలో స్థిరనివాసం ఏర్పాటు చూసుకొని జీవనేలలు గా మారుతాయాన్నారు. కార్యక్రమంలో అర ణ్య శాశ్వత వ్యవసాయ సంస్థ నుంచి పద్మావ తి, నర్సన్న కొప్పుల, ఉయ్యాల్ట్ సంస్థ నుం చి సతీశ్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

12 నుంచి ఆదినారాయణుడి బ్రహ్మోత్సవాలు

- 16న స్వామివారి కల్యాణోత్సవం
- 20న రథోత్సవం, జాతర
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు

ఆదినారాయణ స్వామి విగ్రహం

జిన్నారం, ఫిబ్రవరి 10 : రాష్ట్రంలో సుప్ర సిద్ధ క్షేత్రంగా కొడకంచి ఆదినారాయణస్వామి ఆలయం పేరుగాంచింది. భూదేవి, శ్రీదేవి సమేతంగా కొలువుదీరిన ఆదినారాయణుడు కోరిన కోరికలు తీరుస్తాడనేది భక్తుల విశ్వాసం. రాష్ట్ర రాజధానికి ముప్పై కిలోమీటర్ల దూరం లో ఉన్న కొడకంచి ఆదినారాయణ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. ఈ ఆలయానికి వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ఆలయ పునర్ని ర్మాణంతో దినదినాభివృద్ధి చెందుతున్నది. ప్రకృతి వాతావరణంలో స్వయంభుగా వెలసి న ఆదినారాయణ స్వామి ఆలయం బ్రహ్మో త్సవాలకు సిద్ధమయింది. ఈనెల 12వ తేదీ నుంచి 22వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరు గనున్నాయి. పది రోజులపాటు ఆదినారాయ ణ స్వామి నామస్మరణ మారుమోగనున్నది.

పదిరోజుల పాటు నారాయణుడి నామస్మరణ

12వ తేదీ సోమవారం తొలిసేవ, ప్రత్యేక పూజలు, 13న మంగళవారం అధ్యాయనో త్సవం,14న బుధవారం ప్రభందసేవ, 15న గురువారం పుట్టబంగారు సేవ, అగ్ని ప్రతిష్ఠ, 16న శుక్రవారం రథసప్తమి, శ్రీవారి ధ్వజారో హణం, రాత్రికి స్వామివారి కల్యాణోత్సవం, అశ్వసేవ, 17న శనివారం హోమం, బలిహ రణం, హన్మంతసేవ, 18వ తేదీ ఆదివారం హోమం, గరుడ ప్రతిష్ఠ, రాత్రికి గరుడ వాహ నసేవ, 19న సోమవారం ఉదయం పూజలు, మధ్యాహ్నం అమ్మవారి విమాన సేవ, అలక సేవ, రథ ప్రతిష్ఠ, 20న మంగళవారం స్వామి దివ్య రథోత్సవం, జాతర, 21వ తేదీ బుధ వారం పుష్పయాగం, స్వామివారి ఏకాంత సేవ, 22న గురువారం పదహారో పండుగ గోష్టితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

ఆలయ కోనేరు

బంగారు, వెండి బల్లులు

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఆదినారాయ ణ స్వామి బ్రహ్మోత్స వాలకు సంబంధిం చి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆల యాని కి వచ్చే భక్త లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీటి సౌకర్యం, వైద్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం. వలంటీర్లు ప్రతి భక్తు డికి సహాయసహకారాలు అందిస్తారు. జాతర రో జు పటాన్‌చెరు నుంచి ప్రత్యేక బస్సులు కొ డకంచి వరకు నడుస్తాయి.

– అల్లాణీ రామజీరావు, ఆలయ ఫౌండర్, ట్రస్టీ చైర్మన్

నేడు మంత్రి పర్యటన

మునిపల్లి, ఫిబ్రవరి 10: మునిపల్లి మం డలంలో ఆదివారం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివా రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సతీ శ్ మాట్లాడుతూ మండలకేంద్రమైన మునిపల్లితోపాటు, బుధేరా, కంకోల్, పెద్ద చెల్మడ, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, తాటిపల్లి–మక్తక్యాసారం బీసీరోడ్డు పనులు ప్రారంభిస్తారని తెలి పారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున తరలిరావా లని పిలుపునిచ్చారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష

హత్నూర, ఫిబ్రవరి 10: తెలంగాణ సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠశా లల్లో 5వ తరగతిలో చేరడానికి ఆది వారం ప్రవేశపరీక్ష ఉంటుందని ఆర్సీ వో భీమయ్య ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 5,411మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా, 12పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి నట్లు చెప్పారు. ప్రవేశ పరీక్ష కోసం దర ఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉద యం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహిస్తామన్నా రు. అభ్యర్థులు గంటముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు హాల్ టికెట్‌తోపాటు బాల్‌పాయింట్ పెన్ వెంట తీసుకురా వాలని సూచించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులు

అందోల్, ఫిబ్రవరి 10: విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బో ధిస్తూ ఉల్లాసంగా గడి పారు. జోగిపేటలోని కేంబ్రిడ్జ్ పాఠశా లలో శనివారం స్వయపాలన దినోత్స వాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు సీఎం, మంత్రులు, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులుగా ప్రతిభను చూపారు. వారిని పాఠశాల ప్రిన్సిపా ల్, సిబ్బంది అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ లక్ష్మణ్, కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

సిర్గాపూర్, ఫిబ్రవరి 10: స్థానిక టీ టీడబ్ల్యూఆర్‌జేఎస్ బాలికల గురుకు ల, వాసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలల్లో ఇంటర్నల్ మార్కుల పరిశీలన టీం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా స్థానికంగా చదువుతు న్న టెన్త్ విద్యార్థులు హిందీ, గణితం సబ్జె క్టుల్లో ఇప్పటివరకు జరిగిన ఇంటర్నల్ పరీక్షల్లో వారు సాధించిన ఫలితాల జాబితాపై టీం అధికారులు శ్రీనివాస్, రహీం, శివకుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామలా దేవి, హెచ్ఎం హమీద్ ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానం

బొల్లారం, ఫిబ్రవరి 10: సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థా యి సైన్స్‌పోటీల్లో బొల్లారం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రథ మస్థానం సాధించింది. తొమ్మిదో తర గతి చదువుతున్న బాల కవయిత్రి విజ యలక్ష్మి కవితారచనలో ప్రథమ బహు మతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయు డు శ్రీనివాసరావు శనివారం తెలిపా రు. నీటి పొదుపు అనే అంశంపై బాల కవయిత్రి విజయలక్ష్మి అత్యుత్తమ ప్రతిభతో ప్రథమస్థానంలో నిలిచి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మెమోంటో, ప్రశంసాపత్రా న్ని అందుకున్నట్లు తెలిపారు. పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైన పా ఠశాల విద్యార్థిని విజయలక్ష్మిని హెచ్ ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రశంసాపత్రంతో బాలకవయిత్రి విజయలక్ష్మి

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు గురుకుల విద్యార్థులు

కంగ్టి, ఫిబ్రవరి 10: రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను శనివారం స్థానిక గిరిజన గురుకుల పా ఠశాల అధ్యాపకులు సన్మానించి అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రాయ్ మాట్లాడు తూ ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం చదవుతున్న దినేశ్‌కుమా ర్, బాలాజీ 8వ తరగతి చదువుతున్న శివాజీ ఇటీవల హన్మకొండలో జరిగిన జిల్లాస్థాయి కుస్